29.12_Thur-Tharanam 1-8.qxd 12/28/2023 7:12 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం డిసెంబరు 29,2023**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - బహళ పక్షంతిథి:విదియ ఉ6.45 వరకువార:శుక్రవారం (భృగువాసరే)నక్షత్రం:పుష్యమి రా2.32 వరకు యోగం:వైధృతి రా2.28 వరకు
కరణం:గరజి సా6.45 వరకు తదుపరి వణిజ రా7.30
వరకువర్జ్యం:ఉ8.53 - 10.32దుర్ముహూర్తము:ఉ8.45 - 9.29 మ12.24 - 1.08అమృతకాలం:రా7.37 - 9.21రాహుకాలం:ఉ10.30 - 12.00
యమగండ/కేతుకాలం:మ3.00 -4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 102 వైఎస్ఆర్/కడప శుక్రవారం 29 డిసెంబర్ 2023 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 102 YSR/KADAPA Friday 29 December 2023 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## విజయకాంత్ మృతిపై ఏపీ సీఎం జగన్ సంతాపం



గుంటూరు, :డిసెంబర్ 28 (తరణం బ్యూరో) ప్రముఖ సినీ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఒక సంతాప ప్రకటన విడుదల చేసింది.విజయకాంత్ కుటుంబసభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని సదరు ప్రకటనలో తెలిపారు సీఎం జగన్. యాక్షన్ హీరోగా తమిళ చలన చిత్ర పరిశ్రమలోనే కాదు.. అక్కడి రాజకీయాల్లోనూ ఆయన చెరగని ముద్ర వేసింది తెలిసిందే.ఇదిలా ఉంటే.. 71 ఏళ్ల విజయ్‌కాంత్ ఆరోగ్య సమస్యలతో చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. ఈమధ్యే కోలుకున్నట్లు వైద్యులు ప్రకటించడంతో ఆయన అభిమానులు సంతోషించారు. అయితే కరోనా బారినపడ్డాక ఆయన పరిస్థితి మరింత విషమించింది. దీంతో ఈ ఉదయం ఆయన కన్నుమూసినట్లు ఆస్పత్రి వర్గాలు ప్రకటించాయి.

## ఆయనో లెజెండ్.. విజయకాంత్ మృతిపై మోదీ సంతాపం



ఢిల్లీ : డిసెంబర్ 28 (తరణం బ్యూరో) కోలీవుడ్ నటుడు, డీఎండీకే అధ్యక్షుడు విజయకాంత్ అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. విజయకాంత్ మరణం చాలా బాధాకరమని పేర్కొన్నారు. అలాగే విజయకాంత్ అంత్యక్రియలను తమిళనాడు ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. నేడు సంతాప దినంగా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని థియేటర్లలో సినిమా షోలను రద్దుచేసింది. మరోవైపు సినీ, రాజకీయ ప్రముఖులంతా ఆయన మృతిపై సంతాపం తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు.విజయకాంత్ మరణం బాధాకరం. తమిళ చలనచిత్ర పరిశ్రమలో ఆయనో లెజెండ్. తన నటనతో కోట్లమంది అభిమానులను సొంతం చేసుకున్నారు. రాజకీయ నాయకుడిగా ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేశారు. నాకు మంచి మిత్రుడు. ఆయన లేరనే విషయాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉంది. ఆయన కుటుంబానికి, అభిమానులకు, అనుచరులకు సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి- ప్రధాని మోదీ నా సోదరుడు, డీఎండీకే అధ్యక్షుడు, విలక్షణ నటుడు విజయకాంత్ మరణవార్త తీవ్ర విషాదాన్ని నింపింది. తమిళనాడు రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగారు. నిర్భయం, ధైర్యం అతడి లక్షణాలు. సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన విప్లవ కళాకారుడు. విజయకాంత్ జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా - నటుడు కమల్ హాసన్ విజయకాంత్‌గారి మరణ వార్త బాధాకరం. సినిమా, రాజకీయాల్లో ఆయన ఓ పవర్‌హౌస్. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. - ఎన్టీఆర్ కెప్టెన్ ఆత్మకు శాంతి కలగాలి. ఆయన కుటుంబానికి నా సానుభూతి. ఆయనతో నా అనుబంధం ఎప్పటికీ మరచిపోలేను - త్రిష గొప్ప వ్యక్తిని కోల్పోయాం. విజయకాంత్ మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. కెప్టెన్‌గా ఎంతోమంది హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబానికి, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతి- నటి ఖుష్బూ మనసున్న మనిషి. మహానుభావుడు విజయకాంత్ ఇకలేరన్న నిజాన్ని నమ్మడం కష్టంగా ఉంది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేసుకుంటున్నాను - రచయిత పరుచూరి గోపాలకృష్ణ

## భీమవరంలో సీఎం జగన్ పర్యటన



అమరావతి: డిసెంబర్ 28 (తరణం బ్యూరో) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం భీమవరంలో పర్యటిస్తారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి శుక్రవారం ఉదయం 10 గంటలకు బయలుదేరి భీమవరం చేరుకుంటారు.అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తారు. కార్యక్రమం అనంతరం తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు.

## నా స్నేహితుడు మోదీకి విజయం దక్కాలి.. లోక్‌సభ ఎన్నికల వేళ పుతిన్



మాస్కో: డిసెంబర్ 28 (తరణం బ్యూరో) ప్రధాని నరేంద్రమోదీ రష్యా లో పర్యటించాలని కోరుకుంటున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు.వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడి (మోదీ) విజయాన్ని ఆకాంక్షించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్(%ూ. జీుఅంష్ణుఅఝతీ%)తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.'వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున భారత్‌లో రాజకీయంగా బిజీ వాతావరణం ఉంటుంది. నేను నా స్నేహితుడి విజయాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నా. నా ఆహ్వానాన్ని ఆయనకు అందించండి' అని జై శంకర్‌కు పుతిన్ వెల్లడించారు. ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోదీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. పుతిన్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో భేటీ అయిన దృశ్యాలను జై శంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఐదురోజుల పర్యటనలో భాగంగా ఆయన రష్యా వెళ్లిన సంగతి తెలిసిందే.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తోంది. ఇది యుద్ధాల యుగం కాదని, రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఇదే విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై స్పష్టం చేస్తోంది. ఐరాసలో ఉక్రెయిన్ అనుకూల తీర్మానాల విషయంలో పశ్చిమ దేశాల ఒత్తిడి తట్టుకొని స్వతంత్ర వైఖరిని భారత్ ప్రదర్శించిన సంగతి తెలిసిందే

## మనీలాండరింగ్ కేసు:

### ప్రియాంక గాంధీకి షాకిచ్చిన ఈడీ



ఢిల్లీ: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీకి బిగ్ షాక్ తగిలింది. ఎన్ఆర్ఐకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ప్రియాంక పేరును ప్రస్తావించింది.ఎన్నారై వ్యాపారవేత్త సీసీ థంపి, బ్రిటన్ జాతీయుడు సుమిత్ చద్దాపై నమోదైన మనీలాండరింగ్ కేసులో భాగంగా దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో ప్రియాంకగాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లను ఈడీ చేర్చింది.వివరాల ప్రకారం.. ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా 2006 సంవత్సరంలో ఫరీదాబాద్ ప్రాంతంలోని అమీపూర్ గ్రామంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్ అయిన హెచ్‌ఎల్ పహ్వా ద్వారా 40 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. 2010లో అదే భూమిని తిరిగి పహ్వాకు అమ్మేశారు. అదే విధంగా 2006లో అమీపూర్ గ్రామంలో హెచ్‌ఎల్ పహ్వా ద్వారా.. ప్రియాంక గాంధీ ఓ ఇంటిని కొనుగోలు చేశారు. 2010లో అదే ఇంటిని తిరిగి పహ్వాకు అమ్మటం జరిగింది. ఈ భూముల కొనుగోలు సమయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్నీ విదేశాల నుంచి అక్రమంగా వచ్చాయనేది ఈడీ ఆరోపణ. విదేశాలకు చెందిన సీసీ థంపి(యూఏఈ), సుమిత్ చద్దా ద్వారా ప్రియాంక గాంధీ, ఆమె భర్త వాద్రా భూముల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ పాల్పడ్డారని ఆరోపించింది.ఇక, రాబర్ట్ వాద్రాతోపాటు సంజయ్ భండారీ సన్నిహితులు తంపి, సుమిత్ చద్దాలపై ఈడీ ఢిల్లీ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈడీ వీరిరువురిని అరెస్టు చేశారు. నిందితులు సీసీ థంపీ, రాబర్ట్ వాద్రాల మధ్య డబ్బు లావాదేవీలే కాకుండా లండన్‌లో ఉన్న 12 బ్రయాన్‌స్టన్ స్క్వేర్ ఫ్లాట్‌ను సీసీ థంపి రాబర్ట్ వాద్రా కోరిక మేరకు పునరుద్ధరించారని ఈడీ కోర్టుకు తెలిపింది. లండన్‌లోని 12 బ్రయాన్‌స్టన్ స్క్వేర్, 6 గ్రోస్వెనర్ హిల్ కోర్ట్, లండన్‌తో సహా అనేక అప్రకటిత విదేశీ ఆస్తులను సంజయ్ భండారీ కలిగి ఉన్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఈ రెండు ఆస్తుల్ని నేరపూరితంగా వచ్చిన ఆదాయం నుంచి పొందారు. సీసీ థంపి, సుమిత్ చద్దా ఈ నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను దాచిపెట్టి వినియోగించుకున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటి వరకు సంజయ్ భండారీకి చెందిన రూ.26.55 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ రెండు ఆస్తులు మనీ లాండరింగ్, 2002 నిబంధనల ప్రకారం నేరం ద్వారా వచ్చిన ఆదాయం నుండి పొందబడ్డాయని తెలిపింది.

## మెరుగుపడని ఢిల్లీ వాతావరణం.. 134 విమాన సర్వీసుల్లో జాప్యం



ఢిల్లీ : డిసెంబర్ 28 (తరణం బ్యూరో) ఢిల్లీ లో పొగ మంచు తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. గురువారం ఉదయం ఇక్కడ విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయింది. దాదాపు 134 విమాన సర్వీసుల్లో జాప్యం నెలకొంది.ఢిల్లీకి రాకపోకలు సాగించే జాతీయ, అంతర్జాతీయ విమానాలు వీటిల్లో ఉన్నాయి. మరోవైపు రైళ్ల రాకపోకలపై కూడా వాతావరణం ప్రతికూల ప్రభావం చూపుతోంది. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ సహా 22 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పాలం విమానాశ్రయంలో 25 మీటర్లు, సఫ్దార్‌గంజ్‌లో 50 మీటర్ల దూరం మాత్రమే కనిపిస్తోంది. క్షయ పొగాకు కారణాలివే.. గుర్తించిన భారత శాస్త్రవేత్తలు నేడు ఢిల్లీ నగరంలో ఉష్ణోగ్రత కొన్ని చోట్ల 6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఉదయం 5.30 గంటల సమయంలో పొరుగున ఉన్న ఉత్తర్ ప్రదేశ్, హరియాణా, వాయువ్య రాజస్థాన్‌లో విజిబిలిటీ 25 మీటర్లు మాత్రమే. ఢిల్లీ, పంజాబ్, హరియాణా, చండీగఢ్‌లలో 31వ తేదీ వరకు పొగమంచు అతితీవ్రంగా ఉండొచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. నగర వాసులకు డిసెంబర్ 31 తర్వాత కొంత ఉపశమనం లభించవచ్చని పేర్కొంది. ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించింది. వాయువ్య ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను మరికొన్నాళ్లు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. నేడు, రేపు ఉత్తరప్రదేశ్‌లో ఘజియాబాద్, అలీగఢ్ జిల్లాల్లో పాఠశాలల వేళలను మార్చేశారు. కొన్ని చోట్ల సెలవులు కూడా ప్రకటించారు. నిన్న పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో తొలిసారి తొలిసారి అత్యల్పంగా 2 డిగ్రీల సెల్సియస్ నమోదైన విషయం తెలిసిందే.

## భారత్-రష్యా సంబంధాలు బలంగా ఉన్నాయి : జైశంకర్



మాస్కో: డిసెంబర్ 28 (తరణం బ్యూరో) భారత్-రష్యా సంబంధాలు చాలా బలంగా, స్థిరంగా ఉన్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. రష్యా పర్యటనలో ఉన్న ఆయన..ఆ దేశ విదేశాంగ మంత్రి లావ్రోవ్‌తో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ వ్యూహాత్మక పరిస్థితి, ఘర్షణలు, ఉద్రిక్తతలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ.. పుతిన్-మోదీలు నిరంతరం టచ్‌లోనే ఉన్నారన్నారు.'ఇరుదేశాల మధ్య సంబంధాలు చాలా బలంగా, స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ వ్యూహాత్మక పరిస్థితి, ఘర్షణలు, ఉద్రిక్తతలపై ఈ భేటీలో చర్చించాం. గ్లోబల్ సౌత్ ఎదుర్కొంటున్న సవాళ్లు, భిన్న ధ్రువ ప్రపంచాన్ని ఏకతాటిపైకి తేవడంపై దృష్టి సారించాం. మా ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని భావిస్తున్నాం. ఈ ఏడాది ఇప్పటికే ఆరుసార్లు సమావేశం కాగా ఇది ఏడోది' అని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. జీ20, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఏఎస్ఈఏఎన్ , బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలు ఈ వరుస భేటీలకు దోహదం చేస్తున్నాయని అన్నారు.రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ మాట్లాడుతూ.. భారత్-రష్యా సంబంధాలు సుదీర్ఘమైనవి, చాలా అద్భుతమైనవన్నారు. కాలానుగుణంగా ఇవి మరింత ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులో కుడంకుళం అణువిద్యుత్తు కేంద్రం నిర్మాణానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలాఉంటే, దాదాపు రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నప్పటికీ.. భారత్‌తో మాత్రం రష్యా సంబంధాలు బలంగానే ఉన్నాయి. ఉక్రెయిన్ సంక్షోభంపై ఆచితూచి అడుగులు వేస్తోన్న భారత్.. దౌత్యం, సంప్రదింపుల ద్వారానే ఆ సమస్యకు ముగింపు పలకాలని ఇరుదేశాలకు సూచిస్తోంది

# ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, క్యాట్రాక్ట్ సర్జరీలలో దూసుకు పోతున్న మదనపల్లె లయన్స్ క్లబ్.

**రెండేళ్ళ లో వేళల్లో ఉచిత శస్త్ర చికిత్సలు.**
**పశువైద్య శిబిరాలకు ప్రాధాన్యత.**
**ఆసుపత్రి లో రోగులకు నిత్య అన్నదానం.**
**రక్త నిల్వ ల కొరత ను అదిగమించడానికి రక్త దాన శిబిరాల ఏర్పాటు.**
**మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.**



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అందత్వ నివారణ కోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాజెక్ట్ లో భాగంగా నిరంతరం ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, క్యాట్రాక్ట్ సర్జరీలు నిర్వహించడం లో దూసుకు పోతోంది. మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి బాధ్యతలు చేపట్టిన అనంతరం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చెరువ చేసి అవసరమైన వారికి అపన్న హస్తం అందిస్తూ కంటి వెలుగులు ప్రసాదించటంలో ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారు. ఈ నేపథ్యంలో 2022 - 23 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో 78 క్లబ్బుల జాబితాలో మదనపల్లె లయన్స్ క్లబ్ మొదటి స్థానంలో నిలిచి గత రికార్డులను బద్దలు కొట్టింది. అంతేకాకుండా అన్ని క్లబ్బులలోనూ మదనపల్లె క్లబ్ అధ్యక్షులు ప్రథమ స్థానంలో నిలపడం పట్ల ఆయన పనితీరును అందరు ప్రశంసించారు. తరచుగా కంటి శిబిరాలు నిర్వహించటం అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడానికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో 2023 జనవరి నెల నుండి డిసెంబర్ వరకు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి అందులో 15,060 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించారు. అలాగే కంటి లో శుక్లము ఉన్న వారిని గుర్తించి 960 మందికి ఉచిత క్యాట్రాక్ట్ సర్జరీలు చేశారు. అలాగే 5,025 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగింది. కంటి పరీక్షల కోసం మరియు శస్త్ర చికిత్స లు కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏడాది పొడవునా మధ్యాహ్నం ఉచిత భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.గ్రామీణ రైతులకు ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న పశు సంపద సంరక్షణ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ ఏడాది లో పెద్ద ఎత్తున 10 పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అందులో సుమారు 16 వేల వివిధ రకాల పశు సంపద కు సంబంధించి పరీక్షలు, మందులు, వైద్య సేవలు అందించారు. అలాగే లక్షలాది రూపాయల మందులను పాడి రైతులకు పంపిణీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో రక్తపు నిల్వల కొరతను అధిగమించడానికి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి గత ఏడాది 2 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. 2024 జనవరి నెల లో ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తపు నిల్వలను భర్తీ చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందని లయిన్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కరాచారి తెలిపారు. మరోవైపు విద్యను బోధించే ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను గౌరవించడం జరుగుతొందని వివరించారు. అలాగే విద్యార్థులను విద్య తో పాటు క్రీడలలోను రాణించే విధంగా ప్రోత్సహించడానికి వారికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నా మన్నారు. అదే విధంగా తల్లి దండ్రులకు దూరమై ప్రత్యేక ఆశ్రమాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూన్నామని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభించే సమయంలో గ్రామీణ విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా బడికి పంపాలన్న సదుద్దేశంతో వారికి అవసరమైన స్టేషనరీని అందిస్తూ అక్షరాస్యతను పెంపొందించడం జరుగుతొందని వెల్లడించారు. 2024 నూతన సంవత్సరం లోనూ లయన్స్ క్లబ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ అందరి మన్నలను అందుకుంటామనే ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

# ఒంటిమిట్టలో దోపిడీ దొంగల బీభత్సం




ఒంటిమిట్ట డిసెంబర్ 28 తరణం విలేఖరి మండల కేంద్రమైన ఒంటిమిట్టలో పోలీస్ స్టేషన్ కు వంద మీటర్ల దూరంలో ఇటు రామాలయానికి 100 మీటర్ల దూరంలో గురువారం తెల్లవారుజామున హైవే రోడ్డుకు పక్కన జిల్లా పరిషత్ హై స్కూలుకు ఎదురుగా ఉన్న మూడు దుకాణాలలో దోపిడీ జరిగింది. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకటి టీవీ రిపేర్ అంగడి కాగా, మరొకటి జిరాక్స్ సెంటర్ ఫోటో స్టూడియో, మరొక అంగడి మనీ ట్రాన్సుర్ హార్డ్వేర్ ఎలక్ట్రికల్ దుకాణం గా ఉన్నాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దుకాణాలను పరిశీలించారు. గత ఆరు మాసాల నుండి ఒంటిమిట్ట గ్రామంలో వరుసగా దోపిడీలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చోరీలో 15 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ, మరో దుకాణంలో 4000 రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ పోయినట్లు బాధితులు తెలిపారు. దీనిపై పోలీసులు చర్య తీసుకుని నిజమైన దొంగలను బయటికి తీయాలని దుకాణాల యజమానులు కోరుకుంటున్నారు.

# వి ఆర్ ఎ లకు కనీసవేతనం 26000 రూపాయలు ఇవ్వాలి

**-కడప కలెక్టర్ కార్యాలయంవద్ద నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నగరకార్యదర్శి డి.ఎం. ఓబులేసు.**



కడప, చిన్న చౌక్, డిసెంబరు -28-(తరణం విలేఖరి)-విఆర్ఎలకు కనీసవేతనం 26,000 ఇవ్వాలని, అర్హతకలిగిన వారికి విఆర్వోలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డి వై ఎఫ్ ఐ ) నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. కడప కలెక్టర్ కార్యాలయంవద్ద నిర్వహించిన ధర్నాకు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22,000 మంది గ్రామ రెవెన్యూ సహాయకులు( వీఆర్ఏ) లకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీగా పనిచేస్తున్న వారిని విఆర్ఏలుగా నియమించాలని, పాత పద్ధతిలోనే అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని ,రికవరీచేసిన డిఏ ను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక వీఆర్ఏలకు ఒకరూపాయి వేతనం పెంచకపోగా గత ప్రభుత్వంఇచ్చిన 300 రూపాయలు డి ఏ ను రద్దుచేసిందని వేతనాలు పెంచాలని అనేకసార్లు అధికారులు, మంత్రులచుట్టూ తిరిగినా ఫలితంలేదని, ప్రతిపక్ష నాయకుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చినహామీ నేటికి అమలుకాలేదన్నారు. కేవలం 10,500 వేతనంతో వీఆర్ఏల కుటుంబాలు ఎలాబతకాలన్నారు. తెలంగాణలో వీఆర్ఏలనందర్నీ రెగ్యులర్ ఉద్యోగాలుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయంతీసుకోగా మనప్రభుత్వం కనీసం వేతనాలపెంపు కూడాచేయలేదని తెలిపారు. ప్రభుత్వ స్పందించి వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోపూజారి నాగేంద్ర. జిల్లా అధ్యక్షుడు. డి వెంకటపతి,జిల్లా ప్రధానకార్యదర్శి కటారి అశోక్, జిల్లా కోశాధికారి ఏ. వెంకటరమణ, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ నాయకులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలు జగన్ రెడ్డి పై పోరుబాట

**- కొణతాల వెంకటరావు**



(అనకాపల్లి.డిసెంబర్28, తరణం ప్రతినిధి)ఎన్నికలకు ముందు కేవలం ఓట్ల కోసం అధికారం చేజిక్కించుకోవడం కోసం ఆచరణకు అమలు కానివి హామీలు ఇచ్చి తీరా గద్దె దిగే సమయం ఆసన్నమైన వారు హామీలను ఏ ఒక్కటే అమలు చేయకుండా వారి జీవితాలతో ఆటాడుకున్నారని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు.అంగన్వాడీలు 15 రోజులుగా సమ్మె చేస్తుంటే మంత్రుల కమిటీ వారు ప్రధాన డిమాండ్లను పట్టించుకోకుండా మా ప్రభుత్వం మీకు ఇది చేసాం అది చేసామని చెప్పడం చూస్తుంటే వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు అంగన్వాడీలో చదువుతున్న పిల్లల్ని ప్రాథమిక పాఠశాలకు అటాచ్ చేసి, వారికి మధ్యాహ్నం భోజనం పెట్టాలని చెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నారని,దీనికయ్యే ఖర్చు ఎక్కడ నుంచి ఇస్తారో అధికారులు చెప్పడం లేదని, అలాగే అంగన్వాడి పిల్లల భద్రతకు ఎవరిని బాధ్యులు చేస్తారని వెంకటరావు ప్రశ్నించారు.ప్రాథమిక పాఠశాలలో చాలా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా నడుస్తున్నాయని,ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలో బోధనేతర పనులు విపరీతంగా ఉన్నాయని,ఇది మరింత భారంగా మారుతుందని, అంగన్వాడీ పాఠశాలలను తమ పాఠశాలలో పిల్లలతో అటాచ్ చేయవద్దని కోరుచున్నారని, జగన్ రెడ్డి మానస పుత్రులు అంగన్వాడీలు,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, సమగ్ర శిక్ష అభియాన్ కార్మికులు, ఆశా వర్కర్స్, మా సొంత కార్యకర్తలని చెప్పుకునే వాలంటీర్లు రోడ్డు రోడ్డు బాట పట్టారని,అన్నివేళలా అందరినీ అందరినీ మోసం చేయలేరని జగన్ రెడ్డి మోసాలు తెలుసుకోవడానికి నాలుగు సంవత్సరాల ఆరు మాసాలు పట్టిందని ఈ వర్గాలని మోసం చేయలేరని తుదకు ఎమ్మెల్యేలు ఎంపీలను కూడా అవమానపరిచి సాగనంపుతున్నారని వీరందరూ వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు.విలేకరుల సమావేశంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె లో ఘనంగా 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**ఇందిరమ్మ విగ్రహానికి పాలాభి షేకం,**
**పార్టీ జెండా ఆవిష్కరణ.**
**నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్.**



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం లో ఘనంగా 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ద్విచక్ర వాహనాతో ర్యాలీ గా బెంగళూరు బస్టాండ్ కు చేరుకొని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభి షేకం చేసి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే పార్టీ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్ రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా సేవలు అందిస్తోందన్నారు. దేశ ప్రగతి కోసం ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ లో సేవలందించి ప్రజాస్వామ్య పరిరక్షణ కు కృషి చేశారని గుర్తు చేశారు. 2024 లో జరిగే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసు కోవడం తో పాటు ఆంధ్రప్రదేశ్లోనూ అధికారంలోకి రావడం కోసం అహర్నిశలు శ్రమిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు ప్రాధాన్యత దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్ కె భాష, జిల్లా జనరల్ సెక్రెటరీ పి వెంకటరమణ, సెక్రటరీ ఎల్ చలపతి, మండల అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, పట్టణ మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్, మదనపల్లి మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ రఫి, పాలేటి, యస్ టి సెల్ నాయకులు పి సోమశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ రవీంద్ర, మొహమ్మద్ అలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఖాసీం, శరత్ కుమార్ రెడ్డి, ఎస్ సమీర్, అర్ నాగరాజ, మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావం తెలిపిన రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ



రాజంపేట .డిసెంబర్. 28 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట మున్సిపల్ కార్మికుల సమ్మె దీక్షకు రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల న్యాయబద్ధమైన జీతం పెంచడం, వారి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయడం ప్రభుత్వం బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పక ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.అదేవిధంగా వారికి అధునాతన పనిముట్లు ,యంత్రాలు సమకూర్చి వారిని సమాజంలో ఒక గౌరవప్రదమైన జీవితం అందించాలని కోరారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులు ఐదు, పది సంవత్సరాలలోనే వందల వేల కోట్లకు అధిపతి అవుతున్నారని, సామాన్యుల బతకలేని జీవితాలతో ప్రభుత్వం మొండి వైకరిగా ప్రవర్తించడం తగదున్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, రాజకీయ నాయకులు ప్రజా సేవకులుగా ఉండాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, చౌదయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి, కత్తి సుబ్బరాయుడు, గోవర్ధన్, జనసేన వీర మహిళలు రజిత, శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ మిల్లెట్ మాల్ట్ మరియు రిలాక్స్ కేఫ్ సెంటర్ ను ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 28(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన యూనిట్ మిల్లెట్ మాల్ట్ మరియు రిలాక్స్ కేఫ్ సెంటర్ ను మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్గానిక్ తో చేసినటువంటి రాగి మాల్ట్ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ రిలాక్స్ కేఫ్ ఏర్పాటు చేసిన తిప్పన నాగార్జునకు శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట దీప్తి రమణారెడ్డి, సుబ్బనారాయణ రెడ్డి, జోగయ్య, మాధవ నాయుడు, పండిట్, కృష్ణారెడ్డి, అంకిరెడ్డి పల్లె రామిరెడ్డి, రజక అధ్యక్షుడు సోమిరెడ్డి పల్లె గురుమూర్తి, శివారెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, ప్రజలు, అభిమాను

# రిమ్స్ దారిలో స్పీడ్ గన్లు, బారికేడ్లను ఏర్పాటుచేయండి

### -ఆర్ సి పి నగర కార్యదర్శివర్గ సభ్యులు మడగలం ప్రసాద్.




కడప, చిన్న చౌక్, డిసెంబరు-28-(తరణం విలేఖరి)-రానున్న రెండు, మూడు రోజులలో నూతన సంవత్సర వేడుకలున్న సందర్భంగా రిమ్స్ దారిలో ఆకతాయిలు అధికమవుతారని, మితిమీరిన వేగంతోవెళుతూ సామాన్య ప్రజలకు ప్రాణాపాయం, ప్రాణభయం కలిగిస్తారని ఈ దారిలో స్పీడ్ గన్స్ ను, బారికేడ్స్ ను ఏర్పాటు చేసి అతివేగాన్ని నియంత్రించాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగరకార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ అధికారులను కోరారు.ఆర్ సి పి కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కడపనగరంలో ఏదైనారోడ్డు ఒకటి బాగాఉందని అనుకుంటే! అది రిమ్స్ రోడ్డు ఒకటేనని విశాలమైనరోడ్లు విద్యుత్ కాంతులతో విరజిల్లుతూ ఉంటుందని దానిని అదనుగా భావించి ఆకతాయిలు మద్యాన్ని సేవించి ద్విచక్రవాహనాలపై అధిక శబ్దాలుచేస్తూ, స్టాండ్ ను రోడ్డుకు బలంగా నొక్కిపట్టి నిప్పు రవ్వలను రాజేసుకుంటూ మితిమీరిన వేగంతో ఆదారిపై వెళుతున్న ఇతర వాహనదారులను మృత్యువు అంచులవరకు తీసుకెళ్తారని, అలాంటి ఆకతాయిలను నివారించాలని ఆయన కోరారు. సాధారణంగా ఆదారిలో రోగులు, రోగులకు సంబంధించిన బంధువులు, ఆ చుట్టూ ప్రక్కలలోఉన్న ప్రాంతాలకు చెందినవారు అధికంగా తిరుగుతూ ఉంటారని, ఆ ఆకతాయిలవల్ల వారికి ఏదైనా జరగరాని ప్రమాదం జరగవచ్చునని సంబంధిత అధికారులు ముందుగానే ఆ దారిలో స్పీడ్ గన్నును, భారీ కేట్స్ ను ఏర్పాటుచేసి అతివేగంతో వెళుతున్న వాహనా దారులను అదుపులోకి తీసుకోవాలని, పోలీస్ వారిని అక్కడక్కడ నియమించాలని ఆయన తెలిపారు.

# ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా



ఒంటిమిట్ట డిసెంబర్ 28 తరణం విలేఖరి గ్రామీణ ఆణిముత్యాలను వెలికి తీసి పదును పెట్టి వజ్రాలుగా తీర్చిదిద్దాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట మండల కేంద్రం లో గురువారం ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానం లో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా ఇరుజట్లు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి ఎమ్మెల్యే కొద్దిసేపు క్రికెట్ ను ఆడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయని ఇవి దేశ చరిత్రకే ఓ మచ్చుతునకగా విలుస్తాయన్నారు. 47 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల పండుగలో గ్రామీణ యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభా పాఠవాలను చాటు కోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి దేశానికి పరిచయం చేయాలన్నదే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం, రుగ్మతల నివారణకు ఎంతగానే ఉపకరిస్తాయన్నారు. వ్యాయామం క్రీడల వల్ల ప్రతి మనిషికి ఆర్యోగ సరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. మానవుని జీవన శైలిలో వ్యాయామం ఒక ముఖ్యమైన అంశంగా ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి , వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి , జె సి ఎస్ మండల కన్వీనర్ రఘురాం రెడ్డి , ఎంపీటీసీ నారాయణ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు రఫీ , స్కూల్ చైర్మన్ అస్మత్ , సర్పంచులు కత్తి. సుజాత , వెంకట్ రెడ్డి ,భాషా , చంద్ర ,తక్కువలి శివారెడ్డి , లంక రామ్ రెడ్డి , కృష్ణారెడ్డి కట్టా నారాయణ , భాస్కర్ రెడ్డి , బ్రహ్మానంద్ రెడ్డి , మంత్రి శివారెడ్డి , మాజీ సర్పంచ్ కె.వి వెంకటసుబ్బయ్య , సిద్ధవటం మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు , రావుల సుబ్బారెడ్డి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బీసీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ నియామకం.

### రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిసి లకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే మద్దతిస్తాం.
### లేకుంటే స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉంటాం.
### బీసీ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్.




మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపీ బీసీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ని రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగినేని గోవిందు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అధ్యక్షతన ప్రకటిస్తూ నియామక పత్రాలు అంద జేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశం లో రాష్ట్ర సహాయ కార్యదర్శి గా కొత్తూరి చిన్నరెడ్డెప్ప, రాయలసీమ కార్యదర్శి చెన్నం వెంకట్రమణ, మైనార్టి సహాయ కార్యదర్శి గా కె.అమానుల్లా, అన్నమయ్య జిల్లా గౌరవ సలహాదారు ఎస్.కరామత్, రాజంపేట పార్లమెంటు యూత్ కార్యదర్శి గాదెం నారాయణ స్వామి, ఉపాధ్యక్షులు మేకల లక్ష్మి నారాయణ, మదనపల్లి డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మేకల రెడ్డిరాజు, మదనపల్లె డివిజన్ సహాయ కార్య దర్శులుగా పి.నాగయ్య, డి.మల్లికార్జున, మేకల మనోహర్, కొయ్యూరు శ్రీనివాసులు,మదనపల్లి యూత్ కార్యదర్శి కొత్తూరి చందు, మదనపల్లి సహాయ కార్యదర్శులుగా మేకల చంద్రశేఖర్, జి.భగవాన్ ల తో పాటు పలువురిని నియ మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా దామాషా పద్ధతి లో వచ్చే శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే తామే స్వతంత్ర అభ్యర్థులను నిలబెడతామని ప్రకటించారు. బీసీలకు రాజ్యాధికారంతోనే ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉపాధి ఉద్యోగాల కల్పనలోనూ అవకాశాలు దక్కుతాయని ఆ దిశ గా తమ ప్రయత్నం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో శేఖర్ నాయుడు, రామలింగయ్య లు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

### జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ




రాజంపేట. డిసెంబర్. 28 (తరణం ప్రతినిధి)యువత చదువుతోపాటు క్రీడారంగం, రాజకీయ రంగమే కాక అన్ని రంగాలలోనూ రాణించి శక్తివంతంగా ఎదిగి దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. గురువారం వీరబల్లి మండలానికి చెందిన ఈడిగ పల్లె, వడ్డి పల్లె గ్రామాల యువకుల కోరిక మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారి గ్రామాలలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు సాధన కోసం మలిశెట్టి వెంకటరమణ ఇరుజట్ల కెప్టెన్లకు ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున రూ 20 వేలు క్రికెట్ కిట్టు కొనుగోలు కోసం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఇండేన్ గ్యాస్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, చదువు పట్ల మక్కువ పెంచుకొని, ప్రతి దినము వ్యాయామం చేస్తూ శరీరాన్ని ఆరోగ్యంగా, సౌష్టవంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికలవేళ నేతలు వెదజల్లే డబ్బులు కోసం ఆశ పడకుండా రోడ్లు, పారిశుద్ధ్యం, మంచినీటి వసతి వంటి అభివృద్ధి పనుల కోసం అధికారులను, నేతలను నిలదీయాలని అన్నారు. గ్రామ గ్రామాన ఇందుకోసం యువత నడుం బిగించాలని, అప్పుడే దేశం సమగ్రాభివృద్ధి చెందుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌదయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి,కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి రజిత, శిరీష, వీరబల్లి మండలం వడ్డీ పల్లె క్రికెట్ జట్టు కెప్టెన్ బాలచంద్ర, ఈడిగపల్లె జట్టు కెప్టెన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వెట్టిచాకిరికి తార్కాణం.

### పాలక ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలను చట్ట ప్రకారం చెల్లించడం లేదు.




బద్వేలు డిసెంబర్ 28 తరణం ప్రతినిధి బద్వేలు పురపాలక సంఘ కార్యాలయం దగ్గర బద్వేలు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు. అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్త 'నిరవధిక సమ్మె' మూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ " చెవిలో పూలు పెట్టుకొని " కార్మికులు తమ నిరసనను తెలియపరచడమైనది. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ... కరోనాకాలంలో దేశ ప్రజలను కరోనా నుండి కాపాడింది పారిశుధ్య కార్మికులేనని, కరోనాతో మరణించిన శవాల వద్దకు వారి కుటుంబ సభ్యులు కూడా రాకున్నా పారిశుద్ధ్య కార్మికులు దహనక్రియలు చేసి వారి మానవత్వాన్ని మానవీయ విలువలను దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. జాతీయ కార్మిక లేబర్ కమిషన్ నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి ఏడూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికుల జీతభత్యాలు పెంచాలని, కార్మికులు ఆరు సంవత్సరాలు కాలం వరస క్రమంలో ప్రభుత్వ రంగ, ప్రభుత్వ అనుబంధంగా ఉన్న సంస్థల్లో పని చేస్తే వారిని "పర్మినెంట్" చేయాలని ఆదేశించిందన్నారు. పూర్తి సర్వీసు పని చేసిన వారికి "పెన్షన్ సౌకర్యం" కల్పించాలని భారత రాజ్యాంగాన్ని అనుసరించి కార్మిక చట్టాలు చెబుతున్నాయని, చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దాటవేస్తున్నారని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వెట్టి చాకిరీ కిందికి వస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉలుకు పలుకు లేకుండా అమలు చేయడం లేదని, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు వలన కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించే విధంగా చర్చలను జరిపి జగనన్న ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి- సమాన వేతనము ఇవ్వాలని అలాకాని పక్షంలో రాబోవు రోజులలో అన్ని విభాగ కార్మికుల అందరిని కలుపుకొని ఈ సమ్మెను ఉధృతం చేస్తామని ఈ సమ్మె వలన ప్రజలకు కలిగే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, పట్టణ నాయకులు ఆదిల్, రమణారెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కాలువ నాగేంద్రబాబు, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, వర్కింగ్ అధ్యక్షులు దియ్యాలహరి ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, పట్టణ కమిటీ నాయకులు గంటా శ్రీనివాసులు, ఎన్.పాలయ్య యన్.సత్యరాజు పి.రామ య్య, డి.దేవమ్మ, బి.ప్రవీణ్ మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు

రాజంపేట..డిసెంబర్.28 (తరణం ప్రతినిధి) ఈనెల 26, 27వ తేదీలలో కళకత్తా లో జరిగిన అంతర్జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ లో ప్రతిభ చాటి పథకాలు సాధించారని మాస్టర్లు రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ ,గణేష్ లు తెలిపారు. అంతర్జాతీయ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో తమ క్రీడాకారులు ప్రవల్లిక, సహాస్వీ, కావ్య, కే.ఎల్ హితేషి రజత పతకాలు, మనోజ్, వైష్ణవి రెడ్డి, కృతిక రెడ్డి, డి.తరుణ్ లు కాంస్య పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించినప్పుడే సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని, తమ అకాడమీ ద్వారా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడం గర్వకారణమని తెలియజేశారు.

# 2వ వార్డు లో రాష్ట్ర అభివృద్ధికి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం.

### టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి.



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం రెండవ వార్డు నందు రాష్ట్ర అభివృద్ధికి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి తెలిపారు. గురువారం వార్డు లో పర్యటించి నేరుగా ప్రజలను కలుసు కొన్నారు. అలాగే టిడిపి మరియు జనసేన పార్టీ ల సమిష్టి నాయకత్వంలో భవిష్యత్తు గ్యారెంటీ వాగ్దానాలను ఇవ్వడం జరుగుతోందని వివరించడం జరిగింది. ఇందులో భాగంగా యర్రబల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆడబిడ్డ నిధి నుంచి 15 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి, బీసీల రక్షణ చట్టం తీసుకు రావడంతో టిడిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు.దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందివ్వడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఐదేళ్లలో ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంగా టిడిపి జనసేన ప్రభుత్వం భవిష్యత్తు గ్యారెంటీని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో రెండవ టీడీపీ నాయకులు బాబు నాయుడు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు మంగళ ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# అధికారంలోకివచ్చాక చట్టాలను అమలుచేయని ప్రభుత్వాలను దించాలి

- కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్, కంటిన్జెంట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి.

-కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం, నీరు, గృహవసతి, పారిశుద్ధ్య హక్కులు కల్పించాలి.

- ప్రతి కార్మికునికి కనీసవేతనం 26000 అమలు చేయాలి.

-మునుపటి పెన్షన్ విధానం పునరుద్ధరించాలి.

-ప్రతి కార్మికునికి ఉచిత జీవిత వైకల్య భీమా అమలు చేయాలి.

-4 లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలి.

-అంగన్వాడి, మున్సిపల్, ఆశ, సర్వ శిక్ష అభియాన్, వాలంటీర్స్ , సమస్యలపై "సిపిఎం కడప రౌండ్ టేబుల్ సమావేశం" లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్.




కడప , చిన్న చౌక్ , డిసెంబరు -28-(తరణం విలేఖరి )- డిసెంబర్ 28వ తేదీ ఉదయం 10 గంటలకు కడప స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలసమ్మె 16వ రోజుకు, మున్సిపల్ వర్కర్ల సమ్మె 3 వ రోజుకు చేరుకున్న సందర్భంగా అంగన్వాడి, మున్సిపల్, ఆశ, సర్వ శిక్ష అభియాన్, వాలంటీర్స్ సమస్యలపై సిపిఎం కడప నగరకమిటీ కార్యదర్శి ఏ.రామ్మోహన్ అధ్యక్షతన "సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశం" జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రధానవక్తగా మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడిచిపోతోందని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 ఏండ్లు గడిచిపోతోందని వారు గుర్తు చేశారు. ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన ఎన్నికల హామీలు, వాగ్దానాలు ఇప్పటివరకు ఏఒక్కటీ అమలు కాలేదని వారి మాటలు "నీటి మీద బుడగల్లాగా పేలిపోయాయని" ఎద్దేవాచేశారు. స్వాతంత్రానికి పూర్వంనుండి కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వాలు 4 లేబర్ కోర్టులుగామార్చి, కార్మికుల హక్కులను హరించి, కార్పొరేట్స్ లాభాలకోసం నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చారని, వాటిని వెంటనే రద్దుచేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికవర్గానికి సామాజిక భద్రతకొరకు, పెన్షన్, సంక్షేమనిధి, ఆరోగ్య , ప్రసూతి , జీవితవైకల్య బీమా పథకాలు అమలుచేయాలని వారు కోరారు. నూతన పెన్షన్ పద్ధతి రద్దుచేసి మునుపటి పెన్షన్ పథకాన్ని పునర్దరించాలన్నారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పుఇచ్చిందని, జాతీయ లేబర్ కమిషన్ కనీసవేతనం 26,000 అమలు చేయాలని, నేటి ధరలకు అనుగుణంగా పెంచుతూ వెళ్లాలని చెప్పిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తనుచేసిన చట్టాలను కూడా అమలుచేయని దుస్థితికి దిగజారిన పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి ప్రభుత్వాలను అధికారంనుండి దించాలని కార్మికవర్గాన్ని కోరారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీవేజ్, కంటిన్జెంట్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని లేకుంటే పాలక ప్రభుత్వాల కుర్చీలు కార్మికవర్గం కదిలిస్తాయని హెచ్చరించారు. ప్రతి కార్మిక కుటుంబానికి ఉచితవిద్య, వైద్యం, నీరు, గృహవసతి, పారిశుద్ధ్య హక్కులను గ్యారెంటీ చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వంవస్తే మీన్యాయమైన కోరికలు తీరుస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తార్ మాట్లాడుతూ.. చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు పాలకుల కనుసన్నల్లో పనిచేస్తూ చట్టాలలోనీ బలహీనతలను ఆసరాగాచేసుకుని అవి అమలుకాకుండా అడ్డుపడుతున్నారన్నారు. జనసేన నాయకులు సుంకర శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోవుప్రభుత్వం కార్మిక అనుకూల ప్రభుత్వమని కార్మికుల హక్కులు కాపాడతుందని అన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీరెడ్డి, హరిప్రసాద్, ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు శ్రీనివాసులు, లోక్సత్తాపార్టీ నాయకులు కృష్ణ, డిఎంకె పార్టీ నాయకులు సుబ్బరాయుడు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ నాయకులు డబ్ల్యు.రాము, మహజాన్ పార్టీ నాయకులు సంగటి మనోహర్, సంఘసేవకులు సలావుద్దీన్, బీసీ నాయకులు అవ్వారు మల్లికార్జున, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బాబు భాయ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు జి.శివకుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి , ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మ , అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి, తిరుపాలు, ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులు వి.శివకుమార్, కడపపట్టణ అధ్యక్ష , కార్యదర్శులు జి.ఓబులేసు, ఎస్. షాకీర్, ఎస్.డి.పి.ఐ. నాయకులు చాంద్ బాషా, జహీరుద్దీన్, రాష్ట్ర నిరుద్యోగ పోరాటకమిటీ కన్వీనర్ ఎస్.సిద్దిక్, సిపిఎం కడప పట్టణకమిటీ సభ్యులు చంద్రారెడ్డి, పెన్షన్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణారెడ్డి, న్యాయవాది అమీర్ పీరా, రైతు కూలీ సంఘం నాయకులు రవి తదితరులు మాట్లాడారు.

# అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ ఓ.బీ.సీ. అధ్యక్షులుగా చల్లా జాన్ మార్క్ ( చల్లా నాని ).



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ ఓ.బీ.సీ. అధ్యక్షులుగా చల్లా జాన్ మార్క్ ( చల్లా నాని ) ని నియమిస్తూ అన్నమయ్య జిల్లా డీసిసి అధ్యక్షులు షేక్ అల్లాభకాస్ నియామక పత్రాన్ని అందజేశారు. గురువారం ఈ సందర్భంగా చల్లా నాని మాట్లాడుతూ తనకు కాంగ్రెస్ జిల్లా ఓ.బీ.సీ. అధ్యక్షులుగా నియమిస్తూ అవకాశం కల్పించిన రాష్ట్ర పీ.సీ.సీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం కి, రాష్ట్రమీడియా చైర్మన్ తులసిరెడ్డి కి, మరియు రాష్ట్ర ఓ.బీ.సీ చైర్మన్ మూలా వెంకట్రావ్ కి, అన్నమయ్య జిల్లా డీసిసి అధ్యక్షులు షేక్ అల్లాభకాస్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. అన్నమయ్య జిల్లాలో బిసి లను ఏకం చేసి పార్టీ పురోగతికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా లో ప్రతి నియోజక వర్గం లోను గ్రామ, మండల నియోజకవర్గ స్థాయిలో కమిటీలను కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న వారికి మరియు పని చేయగలిగే సామర్థ్యం కలిగిన వారిని గుర్తించి, తగిన పదవులను వారికి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# తెలుగుదేశం జనసేన పార్టీలకు 150 పైగా అసెంబ్లీ సీట్లు

-వైఎస్ జగన్మోహన్ రెడ్డినీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు పులివెందుల నియోజవర్గ ప్రజలే నమ్మడం లేదు

-మాజీమంత్రి వెంకట గిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి



బద్వేలు డిసెంబర్ 28 తరణం ప్రతినిధిజరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన జనసేన సంయుక్తంగా 150 పైగా అసెంబ్లీ సీట్లు వస్తాయని మాజీమంత్రి తిరుపతి జిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు బద్వేలు సమీపంలోని గోపవరం మండలంలో ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ వైకాపాకు భూస్థాపితం తప్పదని తెలిపారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 82 మంది ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చేది లేదని జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేసినట్లు తెలిపారు తప్పులన్నీ జగన్మోహన్ రెడ్డి చేస్తూ డబ్బు మీద ఆశతో ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చేది లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డికి ఏ మాత్రం తెలియదన్నారు పులివెందుల నియోజకవర్గంలోనే జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఎంత మాత్రం నమ్మడం లేదన్నారు త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా అతి తక్కువ స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు వైకాపా పార్టీని ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు నమ్మడం లేదన్నారు కొందరు ఎమ్మెల్సీలు కూడా వైకాపాను వీడెందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎప్పుడో దిగజారి పోయినట్లు తెలిపారు జగన్మోహన్ రెడ్డి ఎన్ని రాజకీయ జిమ్మిక్కులు చేసిన జరగబోయే ఎన్నికల్లో ఫలితం ఉండకపోవచ్చునున్నారు తెలుగుదేశం జనసేన పార్టీలను ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు బద్వేలు అసెంబ్లీ లో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందని తెలిపారు బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి చేసిన పాదయాత్ర ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు రితేష్ కుమార్ రెడ్డికి ఆయన ఆశీస్సులు అందించారు రితేష్ చేసిన పాదయాత్రకు ప్రజల ఆశీస్సులు ఊహించని స్పందన వచ్చిందని మాజీ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు రితేష్ ముగింపు పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు విలేకరుల సమావేశంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఒద్దిబోయిన ప్రసాద్ రెడ్డి గోపవరం మండల జెడ్పిటిసి సభ్యుడు జయరాం రెడ్డి బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి పాల్గొన్నారు

# వలంటీర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

## ..ఏఐటీయూసీరాష్ట్ర నేత కోన లక్ష్మణ



(అనకాపల్లి.డిసెంబర్ 28,తరణం ప్రతినిధి)వార్డు,గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న వలంటీర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్యులు కోన.లక్ష్మణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలం లోని మూలపేట గ్రామం లోకార్మిక సంఘాలు నాయకులు తో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతు వలంటీర్లను కట్టుబానిసల్లా పనిచేయించడాన్ని వ్యతిరేకిస్తూ సచివాలయ వలంటీర్లు డిసెంబర్ 29 నుండి నిర్వహించబోయే సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో వలంటీర్లు సమర్ధవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి కనీస వేతనాలు, పనిగంటలు, విధి విధానాలు లేకుండా వలంటీర్లతో పనిచేయిస్తున్నారని విమర్శించారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధుల వేధింపులు, తూలనాడడం,చులకన భావంతో చూడడం వంటి ఇబ్బందులకు గురౌతూ వారు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.అనేక ఇబ్బందులకు ఓర్చి కోవిడ్ కాలంలో కూడా సేవలందించారని గుర్తు చేశారు.కొందరు కోవిడ్ బారిన పడ్డారని,పదుల సంఖ్యలో కోవిడ్ తో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం వలంటీర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా దుర్మార్గంగా వ్యవహరించిందని మండిపడ్డారు.గౌరవవేతనం పేరిట అగౌరవంగా అతి తక్కువ వేతనా లతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయించుకుంటుందని విమర్శించారు.వలంటీర్లను కట్టుబానిసల్లా చూస్తూ రాష్ట్ర ప్రభుత్వం పని చేయించుకుంటుందన్నారు. కేవలం ప్రశంసలు తప్ప కనీస వేతనాలను ఇవ్వడం లేదన్నారు.వలంటీర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరికి కనీసవేతనం చెల్లించాలని,సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, జాబ్ చాట్ ఇవ్వాలని, కార్మిక చట్టాలు అమలు చెయ్యాలని లక్ష్మణ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాయిబోయిన. శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తుతున్న ధర్నా లకు మద్దతుగా ఈ నెల 29న అఖిల పక్ష కార్మిక,రైతు,విద్యార్థి, యువజన,మహిళ సంఘాలు ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం లో జరిగే ర్యాలీ లో అధిక సంఖ్య లో పాల్గొన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యలు పరిష్కరించాలి

-ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు రాసిన అంగన్వాడీలు

-అంగన్వాడీల సమస్యలు పట్టని ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం.

-సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు



బద్వేలు డిసెంబర్ 28 తరణం ప్రతినిధిఅంగన్వాడి వర్కర్లు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 17 రోజులో భాగంగా బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి.డి.పి.ఓ) కార్యాలయం సమ్మె శిబిరంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి తమకి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పోస్ట్ కార్డులు ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ... 2019 ఎన్నికల సందర్భంగా నాడు ప్రతిపక్ష నేతగా అంగన్వాడీలకు మా ప్రభుత్వం రాగానే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని, మినీ సెంటర్లలో మెయిన్ సెంటర్లుగా మారుస్తానని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, కనీస వేతనం అమలు చేస్తానని, హెల్పర్లకు ప్రమోషన్లు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరిచి గడచిన నాలుగున్నర సంవత్సరాలలో హామీలు అమలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో చట్టబద్ధంగా అంగన్వాడీలు 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మెను నిర్వీర్యం చేసే దానికి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా మూసివేసిన అంగన్వాడీ సెంటర్లను దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి తెరచడం అత్యంత బాధాకరమని, శిశు సంక్షేమ శాఖ మంత్రి నిసిగ్గుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేశారని ప్రకటించడం, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రస్తుతమిస్తున్న వేతనాలే ఎక్కువ అని ప్రకటించడం అన్యాయమని, అంగన్వాడీల సమస్యలు పట్టని ముఖ్యమంత్రికి 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు కె. సుభాషిని, ప్రధాన కార్యదర్శి,ఆర్.హుసేనమ్మ, నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, కృష్ణవేణి, రాధమ్మ, అరుణమ్మ, మహాలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, లీలావతి, ఉమాదేవి మరియు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టర్ ఇన్సూరెన్స్ చేయండి

## నిర్భయంగాజీవించండి.

కమలాపురం డిసెంబర్ 28(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక డి.సి.సి.బి వద్ద ఏర్పాటు చేసిన యాక్సిడెంటల్ బీమా పాలసీ మేళా యేర్పాటు చేశారు.ఈ సందర్భముగా 18 సం.నుంచీ 65 సం. వయసుగల వాహన దారులకు ప్రమాద బీమా రూ.396/- లతో రూ.10 లక్షల బీమా మొత్తం విస్తృతమైన కవరేజ్ శాశ్వత ,పాక్షిక వైకల్యం,ప్రమాద మరణం,10 రోజుల పాటు ఆసుపత్రి అలవెన్స్ గా రూ.1000/- ,గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు చిల్డ్రన్ ఎడుకేషన్ బెన్ఫిట్,వైద్యఖర్చుల రీ ఎంబర్స్ మెంట్ తదితర ప్రయోజనాలు ఉన్నట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో మైల్ వర్సిల్ రాజగోపాల్ రెడ్డి, ఐపిపి మారుతి కుమార్ తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభకు బస్సులో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ డిసెంబర్ 28(తరణం బ్యూరో) ఆర్భాటాలు లేకుండా సామాన్యుడిగా కాంగ్రెస్ పార్టీ మహాసభ మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉంది అయితే దీనికి ఆదివాసి బిడ్డ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ బస్సులో బయలుదేరి వెళ్లారు వివరాల్లోకి వెళితేఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసిందే.. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆయన ఉట్నూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినప్పటికీ మంత్రి సీతక్క ఉమ్మడి అదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా జిల్లాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనగా ఆమె వెంట ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కూడా పాల్గొన్నారు. దీంతో మళ్లీ అస్వస్థకు గురైన ఆయన గురువారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి వెళ్ళారు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ఆయనను పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహారాష్ట్ర నాగపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ భారీ బహిరంగ సభకు బయలుదేరారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు తీసుకోవడం పట్ల ప్రజలు అభినందిస్తున్నారు కార్యకర్తలు స్థానిక నాయకులతో బస్సులో ప్రయాణించడం పట్ల ఆయన ఉదారత్వాన్ని ప్రశంసిస్తున్నారు

# మహిళ భవనంలో ప్రజా పాలనలో కమీషనర్ తో కలిసి పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, డిసెంబర్ 28 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీ వినాయక మండపం, మహిళా భవన్ అమీన్ పూర్ కమ్యూనిటీ హాల్ శంకర్ గ్రీన్ హోమ్స్, వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి. హాజరైన అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటాకూరి మైపాల్ రెడ్డి, డిఐ బాలరాజు, టి పిఓ పవన్, ఆర్ ఓ వెంకట రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ లో ఘనంగా 139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పఠాన్ చేరు, డిసెంబర్ 28 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని 139వ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీలో బీరంగూడ గుట్ట కమాన్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్ మున్నా, ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, పార్టీ చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నేత, నాయకులు చంద్రశేఖర్, ప్రకాష్, శంకర్, లక్ష్మీకాంతరావు, భిక్షపతి, శంకరయ్య, సురేష్ నాయక్, పెద్ద మల్లేష్ యాదవ్, చుక్కారెడ్డి, అప్పారావు, ఆశగారి లక్ష్మణ్, బైస కృష్ణ యాదవ్, బిల్లె శ్రీనివాస్ యాదవ్, మస్తాన్ నాయుడు, శ్రీనివాసరావు, ఎల్పర్తి మల్లేష్ యాదవ్, అమీన్ పూర్ శ్రీనివాస్, సైదిరెడ్డి, జయవర్ధన్, యాదుల్, సద్గురు రెడ్డి, సంపత్, గౌస్ బాబా, రాము, పెద్ద లక్ష్మణ్, శ్రీధర్, వినయ్, వెంకటేశ్వర్లు, ఫణీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ ఎఫ్ఐఆర్‌ల నమోదుపై సైబరాబాద్ సీపీ సూచనలు

## ఏబది వేల వరకు పోగొట్టుకుంటే స్థానిక పీఎస్ లో ఫిర్యాదు చేయవచ్చు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ కేసుల ఎఫ్ఐఆర్‌ల విషయంలో ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను గమనించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఈ క్రింది సూచనలు చేశారు. గతంలో సైబర్ క్రైమ్స్ ఆర్థిక నేరాల విషయంలో ఒక లక్ష ఏబది వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు పోగొట్టుకున్న సందర్భంలో ప్రజలు సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి దర్యాప్తు చేసేవారు. అలాగే ఒక లక్ష ఏబది వేలు కంటే తక్కువ మొత్తంలో డబ్బు పోగొట్టుకున్న సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రజలు ఫిర్యాదు చేసేవారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్స్ నేరాలు ఎక్కువ అవుతుండడం, ప్రజలు ఇబ్బందిపడడం, త్వరితగతిన సైబర్ క్రైమ్స్ ఆర్థిక నేరాల కేసుల దర్యాప్తు కోసం సైబరాబాద్ సీపీ ఈ క్రింది సూచనలు చేశారు.ప్రజలు ఏదైనా సైబర్ క్రైమ్స్, ఆన్ లైన్ లో ఏబది వేల వరకు పోగొట్టుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అట్టి కేసులను ఇన్ స్పెక్టర్, డిఐ ర్యాంక్ అధికారులు దర్యాప్తు చేస్తారన్నారు. ప్రజలు ఏదైనా సైబర్ క్రైమ్, ఆన్ లైన్ లో ఏబది వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటే సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అట్టి కేసులను సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇన్ స్పెక్టర్ ర్యాంకు అధికారి దర్యాప్తు చేస్తారన్నారు. సైబర్ క్రైమ్స్ నేరాలకు సంబంధించిన ఇతర ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేయాలని ప్రజలకు సిపి సూచించారు



# అత్యంత వైభవంగా అయ్యప్ప పడిపూజ

ఖానాపూర్ డిసెంబర్ 28(తరణం బ్యూరో) కలియుగ దైవం అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జై కె నగర్ లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో గురు స్వామి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రజూర సత్యం దంపతుల ఆధ్వర్యంలో జరిగింది ఈ మహా పడిపూజను భద్రాచలం కు చెందిన చండీ ఉపాసకులు ప్రదీప్ శర్మ తాంత్రిక పూజలు నిర్వహించారు ఆయనతోపాటు గురుస్వామి పిస్పాటిపాపారావు అర్చకులు నితీష్ విజయ ఆచార్యులు పాల్గొన్నారు అయ్యప్ప భజన కోసం ప్రత్యేకంగా ఆర్కెస్ట్రా గణేష్ గురు స్వామి భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా గణపతి కుమారస్వామి అయ్యప్ప స్వాములకు ప్రత్యేక అభిషేకాలు చేసి పదునెట్టాంబడి 18 మెట్లకు ఘనంగా అయ్యప్ప స్వామి భక్తులచే పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు గురుస్వామి అడిదేల రాజన్న ఆలయ కమిటీ శాశ్వత సభ్యులు గురు స్వాములు సట్ల శంకర్ స్వామి తంసప్ అశోక్ స్వామి లు పర్యవేక్షించారు స్వామి సన్నిధిలో రాజూరా సత్యం కుమారుడు మణికంఠ జన్మదిన వేడుకలు జరిపారు గురుస్వాముల దీవెనలను మణికంఠునికి అందించారు



# బీసీ ఐక్యవేదిక ఎన్నికలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్ కె సాయన్న ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత సమీక్ష సమావేశంభేరీ రామచంద్ర యాదవ్అధ్యక్షతన సమావేశం జరిగింది. జై బీసీ అధ్యక్షులు కస్తూరి గోపాలకృష్ణ, మాట్లాడుతూ..ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు, న్యాయం జరగలేదని మనం రాష్ట్రవ్యాప్తంగా రథయాత్ర చేసి తమ ప్రాంతం నుండి హైదరాబాద్ వరకు న్యాయపోరాటం సాగించాలని జిహెచ్ఎంసి ఎన్నికల్లోను ఎంపీ ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా పోటీ చేసి గెలుపు మార్గాలు అన్వేషించాలని కోరారు. బీసీలకు ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీ ఉండాలని అభిలాషించారు.ముఖ్య సలహాదారు డాక్టర్ సత్యనారాయణ బీసీల గురించి సమీక్ష సమావేశాలు జరగాలని గ్రామీణ ప్రాంతం నుండి బీసీలను ఏకం చేయాలని ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి బీసీ అధ్యక్షులు రామాచారి ఈ సమీక్షలో పాల్గొని ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని బీసీలను ఏకం చేయాలని రథయాత్ర ద్వారా బీసీల ఐకమత్యం పెంపొందించి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని కోరారు. బీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కనక చారి మనం జనంలో కెళ్ళి బీసీలను ఏకతాటి పైకి తీసుకొచ్చి సర్పంచ్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ప్రతిదానికి బీసీలు పోటీ చేసే విధంగా చూడాలని చెప్పారు. బీసీ హైదరాబాద్ సెక్రెటరీ సెల్వరాజ్ మాట్లాడుతూ..మనకు ఐకమత్యమే బలం సమస్యల మీద పోరాటం చేస్తూ జనంలోకి వెళ్లాలని కోరారు. హైదరాబాద్ సిటీ నుంచి స్టార్ట్ కావాలని చెప్పారు. బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీలను ఏం చేస్తూ యూత్ మహిళలను కూడా ఇన్వాల్వ్ చేస్తూ ఉద్యమం ఉధృతం చేద్దామని ఎన్నికల్లో పాల్గొనడమే ముఖ్య ఉద్దేశం గెలుపే మనకు ముందుకు నడిపిస్తుంది అని చెప్పారు. బీసీ వికాస్ సమితి అధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ..జై బీసీ ఫెడరేషన్ ఐక్య వేదిక ద్వారా రథయాత్ర సాగించి బీసీల్లో చైతన్యం తీసుకొని రావాలని గెలుపే ముఖ్యంగా ఐకమత్యంతో పని చేస్తూ ముందుకు వెళ్లాలని కోరారు .అశోక్ ఇతరులు కూడా తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. విద్యార్థి విభాగం కేంద్రీయ విశ్వవిద్యాలయం పీహెచ్డీ విద్యార్థి శ్రీ రామ్ యాదవ్ చర్చలో పాల్గొంటూ ఇక ముందు ముందు యువతను, అన్ని యూనివర్సిటీల్లోని విద్యార్థులను ఏకం చేసి ఉద్యమంలో భాగస్వాములు చేయాలని అందులో తనవంతు పాత్రతెలంగాణలోని అన్ని యూనివర్సిటీలో ఉన్న విద్యార్థులను ఏకం చేసి న్యాయపోరాటంలో పాల్గొన్న విధంగా కృషి చేస్తానని వాగ్దానం చేశారు. ఈనాటి విద్యార్థులు రేపటి నాయకులు, పౌరులు దేశభవిస్తు నిర్ధారణ చేసినందుకు విద్యార్థులు నడుము కడతారని చెప్పారు. నేను మీతో ఉంటూ న్యాయపోరాటాల్లో పాల్గొంటానని తెలిపారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్ కె సాయన్న సమీక్షిస్తూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు టికెట్ల కేటాయింపులో అన్యాయం చేసినయనిగెలుపు కూడా బీసీల వరకు రాలేదని గ్రామీణ ప్రాంతం నుండి సిటీ వార్డు సభ్యుల నుండి సర్పంచ్ నుండి ఎంపీ వరకు అన్ని ఎన్నికల్లో పాల్గొనాలని గెలుపు మన ముందు ఉన్న విధంగా అందరు పనిచేయాలని కోరారు. 2024 ఆంగ్ల సంవత్సరం సంక్రాంతి పండుగలకు కొత్త క్యాలెండర్ ఆవిష్కరించాలని సభ్యులందరూ తోచిన విధంగా క్యాలెండర్ విరాళాలు ఇవ్వాలని కోరారు. ఒకవేళ ఎవరైనా పెద్దలు క్యాలెండర్ కోసం విరాళం ఇస్తే స్వీకరించాలని, మనం గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీసీ సంఘాలను విస్తరించి జేఏసీ ద్వారా, బీసీ ఐక్యవేదిక ద్వారా, బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక, అన్ని విధాల అన్ని విధాల న్యాయం జరుగుటకు పోరాటం ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఆఖరుగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ఎంపీ ఎన్నికలు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్ ఎన్నికల్లో ఏ ఎన్నికలనైనా మనం ఎదుర్కొని గెలుపే ముఖ్యంగా ముందుకెళ్దామని అన్ని సంఘాలకు కుల బంధువులకు నాయకులకు కార్యకర్తలకు కోరారు. జిహెచ్ఎంసి అన్ని ప్రాంతాల్లో ఏరియాలో సమావేషాలు ఏర్పాటు చేసుకొని అందర్నీ కలుపుకొని ఐకమత్యంతో ముందుకెళ్దామని అన్నారు. గల్లీ నుండి గ్రామీణ పట్టణాల్లో కూడా కమిటీలు వేయడం ముఖ్యమని తెలిపారు. క్యాలెండర్ డైరీ ఆవిష్కరణచేద్దామని మొట్టమొదట శేరిలింగంపల్లిలో బీసీ ఎస్టాబ్లిష్మెంట్ చేసుకుని తద్వారా బీసీ రథాన్ని రాష్ట్రవ్యాప్తంగా తిప్పుతూ మీడియా ద్వారా యూట్యూబ్ ద్వారా దిన పత్రికల ద్వారా మన యొక్క సిద్ధాంతాలు న్యాయ పోరాటాలు తెలిసే విధంగా పనిచేయాలని కోరారు. ఎన్నికలువస్తూ పోతూ ఉంటాయి.బీసీలకు ఆర్థిక సామాజికన్యాయం జరిగే వరకూ పోరాడాలి, ఉద్యమం ఊపిరిగా పెద్దరికం నిర్మూలన వరకు ఉద్యమించాలని అందులో మనం అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీసీలకు అధికారమే అంతిమ లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కార్యదర్శులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తులు

ఖానాపూర్ డిసెంబర్ 28(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా లో ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలకు అట్టహాసంగా ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నారు ఇందులో భాగంగా మొదటి రోజు మండలం లోని సుర్జాపూర్ మస్కాపూర్ తర్లపడ్ గ్రామంలో పట్టణంలోని ఒకటవ గాంధీ నాగర్ రెండవ వార్డ్ శివాజీ నగర్ లో దరఖాస్తుల వెల్లువ జరిగింది ఈ కార్యక్రమాల్లో పట్టణంలో మున్సిపల్ అధికారులు పల్లెల్లో తాసిల్దార్ పరిమల్ ఎంపీడీవో బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు అయితే దరఖాస్తులు నింపడానికి ఉచితంగా ఇస్తూ ఆశా వర్కర్లను అంగన్వాడీ లను ఉపయోగించుకున్నారు అదేవిధంగా అక్కడికి వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బందితో టేబుల్ కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు సంబంధిత అధికారులు దరఖాస్తులు తీసుకొని రసీదును సైతం ఇస్తున్నారు ప్రజలు ఒకే దరఖాస్తు ఐదు పథకాలు ఇమిడి ఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు మహాలక్ష్మి ,రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు గృహ జ్యోతి చేయూత లాంటి పథకాలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ తోపాటు పలువురు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనగా శివాజీ నగర్ లో యువజన సంఘ సభ్యులు రమేష్ అజయ్ రాము కిషోర్ దరఖాస్తుదారులకు సహకరించగా వైద్య సిబ్బంది సిహెచ్ఓ మీరాబాయి ఏఎన్ఎం లావణ్య సుప్రియ గంగమని లు పాల్గొని దరఖాస్తుదారులకు అవసరమైన సిరప్ లు టాబ్లెట్లను అందజేశారు తదితరులు పాల్గొన్నారు

29.12_Thur-Tharanam 1-8.qxd 12/28/2023 7:12 PM Page 6



# జనవరి 1 నుంచి 3,000 పెంఛన్లు పంపిణీ.

### .సీఎం జగన్ మోహన్ రెడ్డి..
### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న..
### కలెక్టర్ హరి నారాయణన్
### ప్రజా ప్రతినిధులు...



నెల్లూరు డిసెంబర్ 28(తరణం బ్యూరో )జనవరి, 1వ తేదీ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3 వేలకు పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తూ విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై వైఎస్ఆర్ పింఛన్ కానుక, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల అమలు మరియు డా బి.అర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, కందుకూరు, ఆత్మకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, మేకపాటి విక్రం రెడ్డి, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, ఉదయగిరి నియోజక వర్గ ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, నూడా విసి టి. బాపి రెడ్డి, డిఆర్డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడి లు సాంబశివా రెడ్డి, రవీంద్ర, హేనా సుజన, డిపిఓ సుస్మిత, డిఈఓ గంగా భవాని, డిడి సోషల్ వెల్ఫేర్ రమేష్, డిటిడబ్ల్యూఓ పరిమళ, డిఎండబ్ల్యూఓ నిర్మలా దేవి, మైనారిటీ కార్పొరేషన్ ఈడి హైపా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..జనవరి మాసంలో వై.ఎస్ ఆర్ పింఛన్ కానుక, వైఎస్ఆర్ ఆసరా, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం వంటి మూడు కార్యక్రమాలు, ఫిబ్రవరి మాసంలో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం మొత్తం నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నామని, ఎక్కడాకూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు

ఉంటాయనీ, అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ రూపొందించుకోవాలన్నారు. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తూ విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2,250 లు చేశాం. ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చమని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో సగటున పెన్షన్ల కోసం నెలకు 400 కోట్ల మాత్రమే ఖర్చు చేసేవారని, నేడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పెన్షన్ల సంఖ్య 39 లక్షలు ఉండగా, ఈ ప్రభుత్వంలో 66 లక్షల మందికి వైఎస్ఆర్ పింఛన్ కానుక అందచేస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. అర్హత ఉన్న ఏ లబ్ధిదారుడు మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో గ్రామస్థాయిలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చక్కటి చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకురాగలిగామని, ఈ మార్పును ఎలా తీసుకు రాగలిగామన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.రెండో కార్యక్రమం కింద జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని, మూడో కార్యక్రమం కింద జనవరి 23 నుంచి 31 వరకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, నాలుగో కార్యక్రమం కింద వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుందని, ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ఈ నాలుగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుందని, ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1.7 లక్షల పెన్షన్లు జనవరి ఒకటో తేదీ నుంచే ఇస్తారని, 66,34,742మందికి రూ.1968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ కార్యక్రమాల్లో సచివాలయం స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వాములు చేసి ఈ కార్యక్రమాలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంత అయ్యేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్లకు సూచించారు.

# పటాన్ చెరులో ప్రజా పాలన కాంగ్రెస్ గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ.

### .కాట శ్రీనివాస్ గౌడ్




పఠాన్ చేరు, డిసెంబర్ 28 ((తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ గ్రామంలోని మహిళా భవన్ లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. పఠాన్ చేరు నియోజకవర్గంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు రవీందర్, ఆశగారి లక్ష్మణ్, చుక్క రెడ్డి, ఎల్లయ్య, బిల్లే శ్రీనివాస్, సురేష్, నరసింహ, అశోక్, బాలయ్య, ఆశయ్య, క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు

(మెదక్ జిల్లా) డిసెంబర్ 28 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, నర్సంపల్లి లో బాలరాజు గౌడ్, శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జప్తి శివునూర్ లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృధి కాంగ్రెస్ పార్టీ హయాం లోనే జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే పార్టీ స్థాపన చేసి, దేశ స్వాతంత్ర పోరాటం జరిపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆంగ్లేయులు దేశాన్ని దోచుకుని, ఎలాంటి ఆర్థిక వనరులు లేకుండా వదిలిన భారత్ దేశాన్ని అగ్ర దేశాల సరసన చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గర్వంగా చెబుతున్నాం అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె నెక్కిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఎన్నికల హామీలు అమలు పరుస్తున్నామని, మిగతా హామీల అమలు కొరకు ప్రజల వద్దకే వెల్లెట్టుగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రజల పట్ల ఉన్న అభిమానాన్ని తెలియపరుస్తుందనీ కొనియాడారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండల కేంద్రం లో శ్రీనివాస్ గౌడ్ తో పాటు మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, సోషల్ మీడియా కో ఆర్డినాటర్ శ్రీధర్ రెడ్డి, ఫిషర్మెన్ ఉపాధ్యక్షుడు సుధాకర్, తదితరులు, నర్సంపల్లి లో బాలరాజు గౌడ్ తో పాటు మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ రఫీఖ్, గ్రామ అధ్యక్షుడు అన్వర్, బీసీ సెల్ రాజేశ్వర్ తదితరులు, శేరి పల్లి గ్రామంలో గోవర్ధన్ తో పాటు మాజీ సర్పంచ్ కృష్ణా గౌడ్, నాయకులు లక్ష్మి నరసింహులు, చిన్న కృష్ణా గౌడ్, శివ్వోల్ల చంద్రం తదితరులు, జప్తి శివునూర్ లో గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, గౌస్ పాషా, రుక్కుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ పక్రియను పర్యవేక్షించిన..కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 28వ(తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కేంద్రాలకు గురువారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ దరఖాస్తుల స్వీకారణ పక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, మాదాపూర్, కొత్తగూడ, కమ్యూనిటీ హాలులోను ఈ ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని, పేద, మధ్య తరగతి ప్రజలకు మంచి చెయ్యాలనే ఉద్దేశ్యంతో, ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రెండు వేల ఐదు వందల ఆర్థిక సహాయం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేయూత పథకం ద్వారా వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ రోగులకు, కుల వృత్తుల వారికీ ఆసరా పెన్షన్ ద్వారా పెన్షన్ అందిచడం వంటి పథకాలను అందిచడం జరుగుతున్నదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను ఉపయోగించు కోవాలని ప్రజలను కోరారు. ఈ ప్రజా పాలన దరఖాస్తు స్వీకారణ కార్యక్రమం గురువారం నుండి వచ్చే నెల 6వ తారీఖు వరకు కొనసాగుతుందని అన్నారు. కొండాపూర్ డివిజన్ లో మరి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మండలంలో పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన అధికారులు

(మెదక్ జిల్లా) డిసెంబర్ 28 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగిమండల పరిధి గ్రామాలైన భీమ్ రావు పల్లి లో ప్రభుత్వ పాఠశాల, శేరిపల్లి లో గ్రామపంచాయతీ వద్ద. సంకాపూర్ గ్రామపంచాయతీ వద్ద. వల్లూరు గ్రామపంచాయతీ వద్ద. గురువారం ఉదయం 8 గంటల నుండి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించారు. ఎన్నికల హామీలైన ఆరు పథకాల ఆచరణ లో భాగంగా అభయ హస్తం గ్యారంటీ లకు దరఖాస్తులు స్వీకరణ మొదలుపెట్టారు. ఆయా గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించి, ప్రజల కు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ అందేలా, అందరూ సద్వినియోగ పరుచు కోవాలని ఎంపీపీ సబిత, భీం రావు పల్లి సర్పంచ్ కాపు. ఎల్లమ్మ, వార్డు మెంబర్ బోయిని భూషణం. శేరిపల్లి పల్లి గ్రామ సర్పంచ్ చెప్యాల మల్లేశం. సంకాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ సుజాత శ్రీనివాస్. వల్లూరు గ్రామపంచాయతీ వద్ద ఆనందాస్ మహేశ్వరి నరేష్. లు పేర్కొన్నారు. ఈరోజు నుండి జనవరి ఆరో తారీకు వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన పై ప్రజలకు అవగాహన పరిచి, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోనెలా చూడాలని కోరారు. అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యేలా తెలుపుతూ దరఖాస్తులను నింపిడం లో సహకరిస్తూ, లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న తీరును చూసి అధికారులకు ఎంపీపీ సబిత రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో కరీం, శేరిపల్లి సర్పంచ్ మల్లేశం, భీం రావు పల్లి సర్పంచ్ కాపు ఎల్లమ్మ, ఏ.ఓ యాదగిరి, ఐకేపీ ఏపీఎం అశోక్, ఐకెపి సీసీ శంకర్, సుల్తానా, నార్సింగి ఎస్సై అహ్మద్ మోహిఉద్దిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి లో సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్

### వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఎదుర్కొనే సత్తా
### ఏ పార్టీ నాయకుడు కి లేదు
### డిప్యూటీ సీఎం అంజద్ భాష






అన్నమయ్య డిసెంబర్28 (తరణం బ్యూరో(క్రసీ)వై సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి ఎమ్మెల్యే గడి కోట శ్రీ కాంత్ రెడ్డి అధ్వర్యంలో గురువారం నిర్వహించి న సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్ సామాజికకర్నూలు చిత్తూరు జాతీయ రహదారి రింగ్ రోడ్డు సమీపము నుండి స్థానిక శివాలయంవరకు సామాజిక సాధికా బస్సు యాత్ర నిర్వహించారు.శివాలయం సమీపము నుండి స్థానిక బంగ్లా వరకు పాదయాత్ర గా అతిరథ మహారధులు చేరుకున్నారు.ఈ సందర్బంగా డిప్యూటీ సీఎం అంజద్ భాష మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ని ఎదుర్కొనే సత్తా ఏ రాజకీయ పార్టీనాయుకుడికి లేదన్నారు .దివంగత మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు స్థిరస్థాయిగానిలిచాయన్నారు.ఆ మహానేత తనయుడువైయస్ జగన్మోహన్ రెడ్డిమరో అడుగు ముందుకేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చట్టసభలలో సైతం50 శాతానికి పైగా పదవులు ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు . గత ఐదు సంవత్సరాల క్రితం రాయచోటి నియోజకవర్గంలో ఎలా ఉండేది ప్రస్తుతం ఎలా అభివృద్ధికి చెందింది ఒక్కసారి ప్రజల అందరూ గమనించి రన్నారు.రాయచోటి జిల్లా కేంద్రం కావడానికి అహర్నిశలు కృషి చేసిన ఘనత గడి కోట శ్రీ కాంత్ రెడ్డి కే చెందుతుందన్నారు.ఈ విషయం గమనించిరాయచోటి మరింతగా అభివృద్ధి చేయడానికి గడికోట శ్రీకాంత్ రెడ్డిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన బాధ్యత రాయచోటి ప్రజలపై ఉందన్నారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాయచోటిలో జరిగిన సామాజిక సాధికార యాత్రకు తరలివచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే రాబోయే ఎన్నికలలో 175 కు 175 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఖాయమన్నారు.సామాజిక సాధికార యాత్ర కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజా ప్రతినిధులకు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషా, పట్టణ వైసీపీ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్ , వైసీపీ నాయకులు కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ లో పిజెఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బద్దం కొండల్ రెడ్డి



శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్ లో దివంగత నాయకుడు, కాంగ్రెస్ సీఎల్పీ మాజీ లీడర్ పి.జనార్దన్ రెడ్డి16వ వర్ధంతి పాపిరెడ్డి నగర్ లోని వారి విగ్రహం వద్ద బద్దం కొండల్ రెడ్డి కాలనీ అధ్యక్షులు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..జనార్దన్ రెడ్డి సేవాలను కొనియాడారు. అలాగే పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహ కల్ప, రాజీవ్ స్వగృహ ఏర్పాటుకు కృషిచేసిన మహనాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమములో వార్డ్ మెంబర్ రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ రెడ్డి, రమణయ్య, ఎం కొండల్ రెడ్డి, కోటి రావు, శ్రీనివాస్, బిస్మచారి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

29.12_Thur-Tharanam 1-8.qxd 12/28/2023 7:12 PM Page 7



# నారా చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికిన దొమ్మల పాటి రమేష్.



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కుప్పం పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు హెచ్.ఏ.ఎల్ విమానాశ్రయం నందు మదనపల్లె మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం బెంగళూరు టీడీపీ ఫోరం ఏర్పాటు చేసిన సమావేశానికి చంద్రబాబు నాయుడు తో వెళ్ళటం జరిగింది. నియోజకవర్గం లో పార్టీ కార్యక్రమాలను వారికి వివరించడం జరిగింది.

# రెవెన్యూ సమస్యలపై జనవరి 03 న స్పందన కార్యక్రమం

బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 28(తరణం విలేఖరి) : మండలంలోని వేమారెడ్డి అన్నసత్రంలో జనవరి 03 న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఉంటుందని డిప్యూటీ తహసిల్దార్ జాన్సన్ తెలిపారు. బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉండడం వల్ల ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనిద్వారా 50 శాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. అక్కడ పరిష్కారం కానీ సమస్యలను వారం, పది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. మండలంలోని ప్రజలు తమ రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు యస్.రఘురామిరెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, జడ్పిటిసి రామగోవింద రెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

# బిసి హాస్టల్స్ లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల




రాజంపేట. డిసెంబర్ .28 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలో ఉండే బిసి హాస్టల్స్ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి ఓబీసీ మధ్య రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా శాఖ పిలుపుమేరకు గురువారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిసి హాస్టల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్ నీ పరిశీలించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరాల నుంచి మూడు నెలలకు ఒకసారి, నాలుగు నెలలకు ఒకసారి బీసీ హాస్టల్ ని పరిశీలిస్తూనే ఉన్నాంఅని, అధికారులకు కానీ, అధికారంలో ఉన్న పార్టీ నాయకులు కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, హాస్టల్ లోని సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అధికారులు కానీ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ లో ఉండే సభ్యులుగాని, తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న మేడా వెంకట మల్లికార్జున రెడ్డి గానీ, బీసీ, ఎస్టి , ఎస్సీ, వీరందరూ కూడా హాస్టల్స్ కి వెళ్లి పరిశీలించి వాళ్లకు ఏవైతే సమస్యలు ఉన్నాయో అవి వీలుయినంత తొందరగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, యువమోర్చా నాయకులు పి సూర్యచంద్ర ,ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన ఘంటా నరహరి



రాజంపేట. డిసెంబర్. 28 (తరణం ప్రతినిధి) కుప్పం పర్యటనలో భాగంగా బెంగుళూరు విమానాశ్రయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును టిడిపి నేత ఘంటా నరహరి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ నెరవేర్చారు..

### ఆరోగ్యశ్రీ వైద్య సేవలు రూ.25 లక్షలకు పెంపు.
### జిల్లాలో ఎక్కువగా సర్వేపల్లి నియోజకవర్గంలోనే భూ పంపిణీ...మంత్రి కాకాణి





నెల్లూరు డిసెంబర్ 28(తరణం బ్యూరో )రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం ముత్తుకూరు మండలంలోని పిడత పోలూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ .48 లక్షలు,నుడ నిధులు రూ.55 లక్షల వ్యయం తో నిర్మించిన సిసి డ్రైన్ లను మంత్రి ప్రారంభించారు.విద్యార్థినీ,విద్యార్థులకు టాబ్ లు,పేదలకు కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు,ఇళ్లస్థలాలు,రైతులకు పశుదానామృతమ్ అంద జేశారు.గ్రామం లో అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి కాకాణి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎవరు చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఆరోగ్య భద్రత కల్పించి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో 25 లక్షల రూపాయలు వరకు వైద్య సేవలు అందే విధంగా చేశారన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం అంటే పట్టించుకునే వారు కాదని ప్రస్తుతం ఆ విధంగా లేదని ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భరోసా కల్పించిన ఘనత తమ ప్రభుత్వం అన్నారు . అదేవిధంగా ఇటీవల జగనన్న సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉచిత వైద్యం అందించడం జరిగిందన్నారు.104,108 ద్వారా వైద్య సేవలు అందించడంతోపాటు వాలంటీర్లు ఇంటి వద్దకే మందులు అందించే విధంగా సౌకర్యం కల్పించారన్నారు. పేదవారి ఇంటి వద్దకే వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి దక్కిందన్నారు. గతంలో మాదిరి కాకుండా ఆ కుటుంబం మొత్తం వైద్య సౌకర్యం పొందే విధంగా ఆరోగ్యశ్రీ సౌకర్యాన్ని కల్పించారన్నారు. పెన్షన్ సౌకర్యాన్ని దశలవారీగా పెంచుతానని చెప్పిన మాట కట్టుబడి జనవరి ఒకటో తేదీ నుంచి 3000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారు. చేయూత పదకం కింద 18500 ప్రభుత్వం ఇస్తున్నట్లు మంత్రి కాకాణి పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్థికంగా వెనకబడిన వారికి ఇబీసీ నేస్తం కింద 15 వేల రూపాయలు అందిస్తున్నారని మంత్రి కాకాణి తెలిపారు. విద్యార్థులకు అమ్మఒ డి ,రైతులకు రైతు భరోసా, ఆటో లవారికి వాహన మిత్ర, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, వంటి పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మంత్రి కాకాణి అన్నారు. ఇచ్చిన మాటను కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ బీసీ నేస్తం ఎన్నికలకు ముందు చెప్పకపోయినప్పటికీ పదిహేను వేల రూపాయలు అందిస్తున్నట్లు మంత్రి కాకాణి తెలిపారు. ముత్తుకూరు మండలం పిడత పోలూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు 18 కోట్ల 65 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మంత్రి కాకాణి పేర్కొన్నారు. ఇప్పటివరకు 14 కోట్ల 85 లక్షల పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ గ్రామానికి తాను ఎనిమిది సార్లు పర్యటించడం జరిగిందని అందుకు సంబంధించి ఆర్ అండ్ బి ,నాడు నేడు ,ఇరిగేషన్ గ్రామీణ రోడ్లు జడ్పీ గ్రాంట్ కింద అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు . మూడు కోట్ల రూపాయలు పనులు చేయవలసి వుందని, వాటిలో తాగునీటికి సంబంధించి పనులు కూడా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముత్తుకూరు మండలంలో మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించినందున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో 268 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రైతులకు 8094 ఏకరాలు పంపిణీ చేయగా , ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 6610 ఎకరాలు అందజేసి,ఐదు రెట్లు అధికంగా రైతులకు భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి ఎక్కడ ఎటువంటి లోటు పాట లేకుండా చూడాలని లక్ష్యంతో పని చేశామన్నారు. నాన్ ఫిషర్ మ్యాన్ ప్యాకేజీ మండలంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి 25వేలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి దగ్గర ఒప్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.462 విద్యార్థులకు టాబ్ లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు కూడా ఇవ్వడం జరిగిందని మంత్రి కాకాణి పేర్కొన్నారు . ఈ విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డా. చంద్రశేఖర్, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, తహసిల్దార్, ఎంపిడిఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎం.అంకన్న ఏకగ్రీవఎన్నిక

### -విద్యార్థులు, యువజనులు ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధంకావాలి.
### -:పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.



కడప, చిన్న చౌక్, డిసెంబరు -28-(తరణం విలేఖరి)-నెల్లూరులోజరిగిన పిడియస్ యు 23వ రాష్ట్ర మహసభలలో పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు అంకన్న తెలియజేశారు. ఈ సందర్భంగా అంకన్నమాట్లాడుతూ పాలక కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అసంబద్ధ పాలనలపై విద్యార్థుల యువజనల ప్రజా సమస్యల పై నిరంతరం రాజీలేని పోరాటాలకు సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల నెల్లూరునగరంలో జరిగిన పిడిఎస్ యు 23వ రాష్ట్ర మహసభలో తనను ఏకగ్రీవంగా ఎఎన్నుకున్నట్లు ఆయన తెలియజేశారు. పిడియస్ యు విద్యార్థి సంఘం ఆవిర్భంచి 50 సంవత్సరాలు పూర్తయిందని అనేక రాజీలేనిపోరాటాలు కొనసాగిస్తున్నామని కేవలం విద్యార్థుల సమస్యలేకాకుండా యువజనులు, ప్రజల సమస్యలపై పోరుబాట పట్టామని, ప్రధానంగా రాయలసీమ ప్రాంతంలో ఉపాధిఅవకాశాలు కల్పించాలని,విద్య, వైద్యంకోసం నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాలకుచెందిన విద్యార్థులు, యువజనులపక్షాన నిలుస్తున్నామని,కేంద్రంలో మరియు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగాఉందని దానిఫలితంగా వందలాదిమంది విద్యార్థులు, యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఉపాధి అవకాశాలకోసం పరిశ్రమలు తెచ్చేందుకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చొరవచూపకుండా కేవలం ఆస్తులు కాపాడుకునేదానికే మక్కువ చూపుతున్న ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంపై పోరాటాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కేంద్రం, రాష్ట్ర బడ్జెట్లలో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని 1964లో ప్రొఫెసర్ కోఠారి కమిషన్ సిపారసు చేసినప్పటికీ ఇప్పటివరకు ప్రవేశపెట్టిన బడ్జెట్ లలో ఎక్కడకూడా నిధులు కేటాయించలేదన్నారు.కేజీ నుంచి పీజీవరకు ఉచితవిద్య విద్యార్థులకు అందడంలేదని,అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ విద్యాసంస్థలను నిషేధించేందుకు ప్రత్యేకచట్టం తీసుకరావావాలన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు సీట్లకేటాయింపులో రిజర్వేషన్లు కల్పించాలన్నారు యోగివేమన విశ్వవిద్యాలయానికి 50 కోట్లనిధులు కేటాయించాలన్నారు.తాను

కడప,అన్నమయ్య,శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాలు ఇంచార్జిగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి .

### -ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు రాసిన అంగన్వాడీలు
### మా సమయం దగ్గరలోనే ఉంది.



కమలాపురం డిసెంబర్ 28 (తరణం విలేఖరి)అంగన్వాడి వర్కర్లు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 17 రోజులో భాగంగా కమల పురంలోని సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి.డి.పి.ఓ) కార్యాలయం సమ్మె శిబిరంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి తమకి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పోస్ట్ కార్డులు ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సందర్భంగా నాడు ప్రతిపక్ష నేతగా అంగన్వాడీలకు మా ప్రభుత్వం రాగానే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని, మినీ సెంటర్లలో మెయిన్ సెంటర్లుగా మారుస్తానని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, కనీస వేతనం అమలు చేస్తానని, హెల్పర్లకు ప్రమోషన్లు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరిచి గడచిన నాలుగున్నర సంవత్సరాలలో హామీలు అమలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో చట్టబద్ధంగా అంగన్వాడీలు 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహిస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మెను నిర్వీర్యం చేసే దానికి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా మూసివేసిన అంగన్వాడీ సెంటర్లను దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి తెరచడం అత్యంత బాధాకరమని, శిశు సంక్షేమ శాఖ మంత్రి నిసిగ్గుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేశారని ప్రకటించడం, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రస్తుతమిస్తున్న వేతనాలే ఎక్కువ అని ప్రకటించడం అన్యాయమని, అంగన్వాడీల సమస్యలు పట్టని ముఖ్యమంత్రికి 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీ రాణి, మరియు అంగన్వాడి నాయకులుఅంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏ పి యు ఎస్)కాలమానిని , దైనందిని ఆవిష్కరణ :



రాయచోటి డిసెంబర్ 28 తరణం ప్రతినిధి అన్నమయ్య జిల్లా రాయచోటి లోని జిల్లా విద్యా శాఖ అధికారి చేత ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం దైనందిన , కాలమానిని ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భం గా జిల్లా విద్యా శాఖ అధికారి గారు మాట్లాడుతూ ఏ దైనందిన మరియు కాలమానిని చాలా బాగున్నాయని, దేశభక్తి ప్రభోదాత్మకం గా వున్నాయని , దైనందినిలోని జీ వో లు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా గా వున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏ పి యు ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు%%. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాబోవు నూతన సంవత్సరం లో ఉపాధ్యాయుల సమస్యల కోసం ఏ వపి యుఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు యం . నరసింహులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అప్పు స్) జాతీయ స్థాయిలో ఏ పి ఆర్ ఎస్ ఎం కు అనుభందం గా పనిచేస్తూ రాష్ట్రం లో ఉపాధ్యాయుల సమస్యలైన జాతీయ, రాష్ట్ర స్థాయిలో సమాన స్థాయి వేతనాలు, సమాన హక్కులు సాధించేందుకోసం పోరాడుతుందని ఉపాధ్యాయులలో దేశ భక్తి భావాలను పెంపొందించేందుకు పనిచేస్తుందని తెలిపారు.కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి టి . మధుమతి , జిల్లా కార్యదర్శులు టి. శ్రీనివాసులు , బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయ రెడ్డి , కవిత , జిల్లా మహిళా కన్వీనర్ సుశీల , జిల్లా కార్యాలయ ప్రముఖ రెడ్డి ప్రసాద్ , లక్కిరెడ్డి పల్లి మండలాధ్యక్షులు రాజ , వీరబల్లి మండల బాధ్యులు మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు...

# 2024లో సంక్షేమ ఫలాల పంపిణీ పండుగలా జరగాలి

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-ముఖ్యమంత్రి పెంచిన పెన్షన్, ఆసరా, చేయూత, అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రదనాంశాలపై.. వీసీ ద్వారా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి**






కడప, డిసెంబర్ 28 : కొత్త సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీ చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. 2024 జనవరి నెలలో అమలు చేయనున్న నాలుగు ప్రధాన కార్యక్రమాల నిర్వహణ, తీసుకోవలసిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, మైదుకూరు, రాజంపేట ఎమ్మెల్యేలు రఘురామి రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సలహాదారు రాజోలు వీరారెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి.శివప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. సీఎం వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వచ్చే ఏడాది జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీ కార్యక్రమం.. గ్రామ సచివాలయాల నుండి జిల్లా స్థాయి వరకు.. పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఒకటవ అంశంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవ్వా తాతలు, వితంతువులతో పాటు.. చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, పాదరక్షలు కుట్టేవారు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ బాధితులకు వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి పెంచిన కొత్త వైఎస్సార్ పెన్షన్ కానుక ను అందజేయనున్నారన్నారు. పెంచిన కొత్త పెన్షన్ లబ్ధిని రూ.2,750నుంచి రూ.3,000కు పెంచుతూ.. ఈ డిసెంబర్ మాసం నుంచే అమలు చేస్తోందన్నారు. రెండవ అంశంగా జనవరి 19న రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాలనలో చేపట్టిన సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా విజయవాడలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన డా. బి.ఆర్. అంబేద్కర్ భారీ విగ్రహాన్ని జనవరి 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవిష్కరించనున్నారన్నారు. అదే విగ్రహం ఫోటో ఫ్రేమ్ లను అదేరోజున అన్ని గ్రామ సచివాలయంలో.. ప్రతిష్టించి ఉత్సవాలు జరపలన్నారు.అలాగే మూడో అంశంగా జనవరి 23న చివరి దఫా వైఎస్సార్ ఆసరా సొమ్ము విడుదల కార్యక్రమంపై రెండు విడతలుగా చేపట్టే ప్రచారం, నాల్గవ అంశంగా ఫిబ్రవరి 5 నుంచి 14వ తేది వరకు వైఎస్సార్ చేయూత పథకం కింద ఆర్థిక సహాయం పంపిణీ చేసే కార్యక్రమాలు, అదేవిధంగా వాలంటీర్లచే సంక్షేమ పథకాలపై లబ్ధిదారులచే రూపొందించిన బెస్ట్ టెస్టిమోనీ వీడియోలను అప్లోడ్ చేయించడం, జనవరి ఒకటి నుంచి రెండో ఫేజ్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు తెలియజేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డీఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు ను కలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లె డిసెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కుప్పం పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మదనపల్లె మాజీ శాసన సభ్యులు షాజహాన్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే దుశ్యాలువ తో సన్మానించారు. అలాగే పార్టీ అధినేత సొంత నియోజకవర్గం పర్యటన కు స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం లో టిడిపి పార్టీ కార్యక్రమాలు ను వారి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు.

# వైఎస్సార్ పెన్షన్ కానుక, కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



అన్నమయ్య డిసెంబర్ 28( కారణం బ్యూరో) కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలకు సంబంధించి ఒక షెడ్యూల్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పథకాలకు ఆయా నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం వెళ్లాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఒక ఉత్సవం లాగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వారిని భాగస్వాములు చేయాలన్నారు. కార్యక్రమాన్ని సంబంధిత అధికారులందరూ సీరియస్ గా తీసుకొని ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని విజయవంతం చేయాలన్నారు.

# గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరుగుతోంది.

**-జి జి ఎంపి అంచనా నిధులు రూ.40 లక్షలతో బ్రిడ్జ్ , కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ.**
**-నగరంలోని మృత్యుంజయ కుంట శివాలయం అభివృద్ధికి రూ.38.50 లక్షల అంచనా వ్యయంతో ఆలయ పున నిర్మాణ పనులకు భూమి పూజ**
**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, కే సురేష్ బాబు**



కడప డిసెంబరు,28 (తరణం బ్యూరో):– రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతోందనిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, కే సురేష్ బాబు లు సంయుక్తంగా పేర్కొన్నారు.గురువారం 6వ డివిజన్ పరిధిలో కొండాయపల్లె విద్యుత్ నగర్ నందు కార్పొరేటర్ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతోందని అన్నారు. గత పాలకులు నాయకులు నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి చేయలేకపోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లుగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ నగర్ నందు జిజిఎంపి నిధుల కింద రూ.40 లక్షల అంచనా వ్యయంతో కాల్వ బ్రిడ్జ్, 2 కల్వర్టులకురాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరిగింది.మృత్యుంజయ స్వామి (శివాలయం) అభివృద్ధికి భూమి పూజా కార్యక్రమం:ఆలయ అభివృద్ధి కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అంచనా నిధులు రూ. 38.50 లక్షలతో నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, కే సురేష్ బాబుల చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కార్పొరేటర్ నాగేంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఆలోచనలే... మన ఆవిష్కరణలు.

**-రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి.**
**-భావిభారత శ్రవిత్తులుగా ఎదగాలి.**
**- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలి**
**- రెండు రోజులపాటు విద్యార్థుల ఆలోచనలకు ప్రేరణ ఇవ్వనున్న ప్రదర్శనలు.**



కడప డిసెంబర్,28 (తరణం బ్యూరో):– మన ఆలోచనలే.. మన ఆవిష్కరణలు అని ఆటవిక జీవనం నుండి పరిణమించిన మానవిక వికాసమే విజ్ఞానం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు.గురువారం స్థానిక మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నందు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి,ఎస్ సి ఇ ఆర్ టి ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ను కడప నగరంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు ఒక పండగ రోజు అని విద్యార్థి దశలో తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఒక సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం అంటే పాఠశాలల్లో గాని ఆ నగరంలో ఒక పండగ వాతావరణం ఉండేదని అన్నారు. అలాంటిది ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన కడప నగరంలో నిర్వహించడం శకరమైన విషయమని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ రాష్ట్రస్థాయి సైన్స్ వేర్ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి కూడా విద్యార్థినీ విద్యార్థులు తమ తమ ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు రావడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలన్నీ కూడా పైనే ఆధారపడి ఉన్నాయని, పూర్వ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రదర్శనకు వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణలను అభినందించాలని చెప్పారు. సివి [illegible] అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులు అందరూ రాబోవు రోజుల్లో అసలు వ్యక్తులుగా ఎదగాలని అన్నారు. ఆ దిశలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని, ముఖ్యమంత్రి గారి ఉద్దేశం కూడా ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలని, చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అన్ని ప్రభుత్వ పాఠశాలలను రివెండ్ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలలో విద్యారంగానికి నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్ద పీట వేసి సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం అనేక పథకాలు ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందని ఇందులో అమ్మఒడిన పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నీ మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మక ఆలోచన విధానాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిభ పాట వాలను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కడప నగరంలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, విద్యార్థులు తమ విద్యలో సాధన చేస్తూ సృజనాత్మక ఆలోచన విధానం పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి పేదవాడు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ఆలోచించి ఫీజు రియంబర్స్మెంట్ పథకను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి,ఎస్ సి ఇ ఆర్ టి ప్రతాప్ రెడ్డిల చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన గదులను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ప్రదర్శనలో ఉంచిన ప్రదర్శనలపై విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర ఉద్యాన శాఖ రహదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, ఇతర అధికారులు, కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి అహమ్మద్, ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు, 26 జిల్లాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మోసం చేసిన సీఎం జగన్



కమలాపురం, డిసెంబర్ 28(తరణం విలేఖరి) సీఎం జగన్ గత ఎన్నికల సమయంలో తమ స్వార్థం కోసం మైనార్టీలకు ఆశ కలిగించి ముస్లిం ల ఓట్లు వేయించుకొని మోసం చేశారని నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ గౌస్ మోదిన్అన్నారు. కమలాపురం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన, సంక్రాంతి కానుక, విదేశీ విద్య, కుట్టు మిషన్ల పంపిణీ చంద్రబాబు హయాంలో ముస్లింలకు చాలా ప్రయోజనం గా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా, 12వ వార్డు కౌన్సిలర్ బాబుల్, కమలాపురం మైనార్టీ నాయకులు రెడ్డి కరీం, కడప పార్లమెంట్ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ కార్యదర్శి హుస్సేన్ భాష, శంకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ బీసీ ఉపాధ్యక్షులు దాదిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.